నమస్తే తెలంగాణ
సిద్దిపేట
I | హైదరాబాద్, సోమవారం 28 ఏప్రిల్ 2025 | SIDDIPET

సిద్దిపేటలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

బీఆర్ఎస్.. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక

- మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే
- బీఆర్ఎస్ లేని తెలంగాణను ఊహించలేము
- తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని తెచ్చిన పార్టీ
- కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటాం
- అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు
- మాజీ మంత్రి హరీశ్‌రావు
- సిద్దిపేట హౌసింగ్ బోర్డు కమాన్ వద్ద బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

సిద్దిపేట, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీక, బీఆర్ఎస్ అంటే తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని తెచ్చిన పార్టీ అని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట హౌసింగ్ బోర్డు కమాన్ వద్ద పార్టీ జెండాను బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సిద్దిపేటలో 24 ఏండ్ల క్రితం పుట్టిన ఈ పార్టీ, తెలంగాణ కోసం పోరాటం చేసిందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచం మొత్తానికి చాటి చెప్పిందన్నారు. సమైక్య పాలకుల అణచివేత నుంచి స్వాతంత్ర్యం కల్పించిన పార్టీ అన్నారు. చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని, తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అద్భుతంగా తీర్చి దిద్దినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ లేకుండా తెలంగాణను ఊహించలేమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి, ఆదాయం కుంటుపడిందన్నారు. హామీలు ఎగ్గొట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటుందని,సిద్దిపేట అంటే ప్రభుత్వము ఓర్వలేని పరిస్థితి ఉందన్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు. సిద్దిపేటకు మంజూరైన అభివృద్ధి పనులు, నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం కొడంగల్ తరలించుకు పోయిందని విమర్శించారు. గులాబీ పార్టీ పుట్టినరోజును రాష్ట్రమంతా ఘనంగా జరుపుకుంటున్నదని, రాష్ట్ర ప్రజలందరికీ, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, తెలంగాణ ఉద్యమకారులకు, బీఆర్ఎస్ అభిమానులకు హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కొండం కవిత, అనగోని వినోద్, అరవింద్‌రెడ్డి పాల్గొన్నారు.

మళ్లీ కేసీఆర్ సారే కావాలంటున్నారు..

పెద్దగుండవెల్లిలో బీఆర్ఎస్ జెండావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, ఏప్రిల్ 27: తెలంగాణలో మళ్లీ కేసీఆర్ సారే ముఖ్యమంత్రిగా ఉండాలని, ఆయనతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ప్రజలంతా అనుకుంటున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం దుబ్బాక పట్టణంలో బీఆర్ఎస్ జెండాను ఆయన విష్కరించారు. దుబ్బాక మండలం పెద్దగుండావెల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లోనూ జెండావిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులకు, ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇంతింతై వటుడింతై అన్నట్లుగా.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు కేసీఆర్ ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ నేడు మహా వృక్షంగా మారి తెలంగాణకు అండగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ 15 నెలల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్నారు. ఆరుగ్యారెంటీలు, హామీలు, ప్రజా సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందన్నారు. కార్యక్రమాల్లో రొట్టే రాజమౌళి, ఎల్లారెడ్డి, కైలాష్, రవీందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, వంశీ, శ్రీనివాస్, భూంరెడ్డి, యాదగిరి, స్వామి పాల్గొన్నారు.

జైతెలంగాణ నినాదాలతో హోరెత్తిన గజ్వేల్

- జెండావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి
- వరంగల్‌కు తరలిన హుషారుగా బయలుదేరిన గులాబీ సైనికులు

గజ్వేల్‌లో జెండావిష్కరణలో పాల్గొన్న యాదవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, ఏప్రిల్ 27: గజ్వేల్ నియోజకవర్గం నుంచి ఎల్కతుర్తి సభకు ఆదివారం బీఆర్ఎస్ సైనికులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ములుగు మండలం వంటిమామిడి నుంచి మొదులుకుని కొండపాక మండలం దర్గా వరకు దారిపొడవునా ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు రజతోత్సవ భారీ బహిరంగ సభకు తరలివెళ్లాయి. తూప్రాన్, మనోహరాబాద్, మర్కూక్, ములుగు, వర్గల్, జగదేవ్‌పూర్, గజ్వేల్, కొండపాక, కుకునూర్‌పల్లి మండలాల బస్సులు ఒకేసారి బయలుదేరడంతో రోడ్డంతా గులాబీమయంగా మారింది. నియోజకవర్గంలో 280కి పైగా బస్సులు వరంగల్ సభకు బయలుదేరాయి.

గజ్వేల్‌లో పార్టీ జెండావిష్కరణలో...

ఆదివారం గజ్వేల్ పట్టణంలో తెలంగాణతల్లి విగ్రహం వద్ద పార్టీ జెండావిష్కరణలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ర్యాలీగా బయలుదేరారు. అనంతరం జెండా ఊపి వరంగల్ సభకు బస్సులను పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చరిత్రలో నిలిచేలా ఈ సభ విజయవంతం అవుతుందని, ప్రతి ఒక్కరూ కేసీఆర్ వైపే మళ్లీ చూస్తున్నారని, ఎప్పుడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా వస్తారని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ప్రజలను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నీ రాజమౌళి, ఏఎంసీ మాజీ చైర్మన్లు మాదాసు శ్రీనివాస్, జహంగీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో జైతెలంగాణ నినాదాలు చేస్తూ ఎల్కతుర్తికి బయల్దేరిన ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

చేర్యాల మీదుగా ప్రయాణించిన కేసీఆర్

ఆదివారం రాత్రి బస్సులో నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న కేసీఆర్

చేర్యాల, ఏప్రిల్ 27 :ఎల్కతుర్తిలో ఆదివారం బీఆర్ఎస్ రజతోత్సవ సభకు హాజరైన అధినేత కేసీఆర్ తిరుగు ప్రయాణంలో రాత్రి రోడ్డు మార్గంలో బస్సులో ప్రయాణించారు. రాత్రి జనగామ నియోజకవర్గంలోని తరిగొప్పుల మండల కేంద్రం మీదుగా నర్మెట్ట, మద్దూరు మండలంలోని లద్నూరు, మద్దూరు నుంచి చేర్యాల మండలంలోని ముస్త్యాల, చేర్యాల పట్టణం మీదుగా వేచరేణి, కొమురవెల్లి నుంచి ఐనాపూర్, పోసాన్‌పల్లి మీదుగా రాత్రి పొద్దుపోయిన తర్వాత తన వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. ఆయా గ్రామాల్లో మంగళహారతులతో కేసీఆర్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చారు. కేసీఆర్ బస్సులో నుంచి అభివాదం చేశారు. కేసీఆర్ వెంట ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

సిద్దిపేట హౌసింగ్ బోర్డు కమాన్ వద్ద బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న హరీశ్‌రావు

గజ్వేల్‌లో జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి

గులాబీ గుబాళింపు

మెతుకుసీమ ఆదివారం గులాబీమయంగా మారింది. ఊరూవాడ గులాబీజెండాలు రెపరెపలాడాయి. బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని నాయకులు ఉదయమే పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం దండులా ఎల్కతుర్తి సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా దారులన్నీ గులాబీ శ్రేణుల వాహనాలతో నిండిపోయాయి. జై తెలంగాణ.. జై కేసీఆర్ నినాదాలతో మిన్నంటాయి. సిద్దిపేట-ఎల్కతుర్తి రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిండిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం మీద వ్యతిరేకతతో రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు తదితర వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడంతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి.

– నమస్తే తెలంగాణ న్యూస్ నెట్‌వర్క్, ఏప్రిల్ 27

సిద్దిపేట రంగధాంపల్లి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

నర్సాపూర్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి


సంగారెడ్డిలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

పటాన్‌చెరులో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు

సంగారెడ్డి నుంచి ఎల్కతుర్తికి తరలివెళ్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శ్రేణులు

సంగారెడ్డిలో సభకు వెళ్లే బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు

సిద్దిపేట వరంగల్ రహదారిపై బస్సుల రద్దీ

దుబ్బాకలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, నాయకులు

గజ్వేల్ నుంచి వరంగల్ సభకు బస్సులో తరలివెళ్తున్న కార్యకర్తల అభివాదం

బీరంగూడ నుంచి పటాన్‌చెరుకు భారీ ర్యాలీతో వస్తున్న బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి


పటాన్‌చెరులో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

తరలిన గులాబీదండు

- రజతోత్సవ సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు
- కార్యకర్తల నుంచి ముఖ్య నేతలంతా ఎల్కతుర్తికి పయనం
- ఊరూవాడ రెపరెపలాడిన గులాబీ జెండా
- పార్టీ జెండాలు ఎగురవేసిన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు
- ఎల్కతుర్తి వెళ్లే వాహనాలకు పచ్చజెండా ఊపిన నాయకులు

సంగారెడ్డి. ఏప్రిల్ 27(నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు జిల్లాలో ఘనంగా జరిగాయి. ఊరూవాడ గులాబీ జెండా రెపరెపలాడింది. ఆదివారం ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ బాధ్యులు తమ ప్రాంతాల్లో జెండాలు ఎగురవేశారు.బీఆర్ఎస్ నేతలు తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి 'జై తెలంగాణ..జై కేసీఆర్' అంటూ నినదించారు. రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బహిరంగ సభకు జిల్లా నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కాంగ్రెస్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్న రైతులు, యువకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా వరంగల్ సభకు జిల్లా నుంచి వెళ్లారు. వరంగల్ వెళ్లే పార్టీ శ్రేణుల వాహనాలతో జిల్లాలోని ప్రధాన రహదారులపై సందడి నెలకొంది. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎల్కతుర్తి వెళ్లే వాహనాలకు ఆయన జెండా ఊపారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, బీఆర్ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి, నరహరిరెడ్డి, మామిళ్ల రాజేందర్, డా.శ్రీహరి, లక్ష్మీ తదితరులు ఉన్నారు. అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ జోగిపేటలోని హనుమాన్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ జెండాను ఎగురవేశారు. అనంతరం ఎల్కతుర్తి సభకు వెళ్లే వాహనాలకు పచ్చజెండా ఊపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు జైపాల్‌రెడ్డి నియోజకవర్గ ముఖ్యనాయకులు ఉన్నారు. జహీరాబాద్ లోని ఐబి వద్ద ఎమ్మెల్యే మాణిక్‌రావు బీఆర్ఎస్ జెండా ను ఎగురవేశారు. ఆ తర్వాత వరంగల్ సభకు వెళ్తున్న వాహనాలకు పచ్చజెండా ఊపారు. పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. పటాన్‌చెరులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ జెండాను నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మెట్టుకుమార్‌యాదవ్ తదితరులు కలిసి ఎగురవేశారు. అనంతరం మైత్రిగ్రౌండ్ నుంచి వరంగల్ సభకు వెళ్తున్న వాహనాలకు బీఆర్ఎస్ నేత ఆదర్శ్‌రెడ్డి తదితరులు పచ్చజెండా ఊపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు మెట్టుకుమార్‌యాదవ్, సింధు ఆదర్శ్‌రెడ్డి, నాయకులు గడీల శ్రీకాంత్‌గౌడ్, వెంకటేశంగౌడ్, శ్రీధర్‌చారి తదితరులు ఉన్నారు. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి నిజాంపేట వద్ద బీఆర్ఎస్ జెండాను ఎగురవేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వరంగల్ సభకు బయలుదేరి వెళ్లారు.

బీఆర్ఎస్.. తెలంగాణ ఇంటి పార్టీ

బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి

పటాన్‌చెరు, ఏప్రిల్ 27: తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ ప్రజలే పరమావధిగా పని చేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని, బీఆర్ఎస్ అంటే తమ ఇంటి పార్టీగా తెలంగాణ ప్రజలు భావిస్తారని బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి అన్నారు. పార్టీ రజతోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పక్కన పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో గులాబీ శ్రేణులు సభకు తరలివెళ్లారు. పటాన్‌చెరు. రామచంద్రపురం, అమీన్‌పూర్, జిన్నారం, గుమ్మడిదల మండలాల నుంచి భారీ సంఖ్యలో తరలిపోయారు. ఆదర్శ్‌రెడ్డి బీరంగూడ కామన్ నుంచి పటాన్‌చెరు మైత్రి మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పటాన్‌చెరులో కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులు మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్య మైత్రిమైదానంలో వాహనాలు ఏర్పాటు చేసి వరంగల్ సభకు నాయకులు, కార్యకర్తలను తరలించారు. పటాన్‌చెరు పట్టణం గులాబీమయంగా మారిపోయింది. కార్పొరేట్ మెట్టు కుమార్ యాదవ్ భారీసంఖ్యలో నాయకులు, కార్యకర్తలను తరలించడంతో పటాన్‌చెరులో బీఆర్ఎస్‌కు పూర్వవైభవం వచ్చిందని నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. తెల్లాపూర్, కొల్లూర్ వైపు నుంచి బీఆర్ఎస్ నాయకులు సోమిరెడ్డి, సాయిచరణగౌడ్ అంబాసిడర్ కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. రామచంద్రాపురం నుంచి కార్పొరేటర్ సింధూరెడ్డి, అంజయ్య, రాములు గౌడ్ వరంగల్ సభకు భారీసంఖ్యలో ప్రజలను తరలించారు. జిన్నారం మండలం నుంచి తెలంగాణ ఉద్యమకారుడు వెంకటేశం, మండల శాఖ అధ్యక్షులు రాజేశ్, బొల్లారం మున్సిపాల్ నుంచి మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో వరంగల్ సభకు తరలివెళ్లారు. బీఆర్ఎస్ నాయకులు కుమార్ గౌడ్, ఐలాపుర్ మాణిక్‌యాదవ్‌తో పాటు పలువురు నాయకులు వరంగల్ సభకు తరలివెళ్లారు. ఆదివారం పటాన్‌చెరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు వార్డుల్లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు పార్టీ జెండాలు ఆవిష్కరించి సంబురాలు నిర్వహించారు.

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి వరంగల్ జిల్లా ఎల్కతుర్తి రజతోత్సవ సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి

తెలంగాణ ఉద్యమం దేశానికే ఆదర్శం

- బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్‌లో పార్టీ జెండావిష్కరణ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 27: తెలంగాణ ఉద్యమం దేశానికే ఆదర్శంగా నిలిచించిదని, ప్రజాస్వామ్య విధానంలో శాంతియుతంగా పోరాటం చేసి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని బీఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం మెదక్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జడ్పీ మాజీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్లు మల్లికార్జున్‌గౌడ్, బట్టి జగపతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ మామిళ్ల అంజనేయులు, కో కన్వీనర్లు గడ్డమీది కృష్ణాగౌడ్, లింగారెడ్డి, జుబేర్ తదితరులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుట్రలు, ప్రలోభాలతో తెలంగాణ ఉద్యమాన్ని అణచివేయాలని ఆనాటి కాంగ్రెస్ చూసిందన్నారు. అన్నిటిని తట్టుకుని కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారని, సాధించిన రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జయరాజ్, చంద్రకళ, కిశోర్, శ్రీనివాస్, సాధిక్, మధు, సోములు, చింతల నర్సింలు, జగదీశ్, గట్టేశ్, నగేశ్, అంజాగౌడ్, మేడిశెట్టి శంకర్, మోచి కిషన్, గోపాలకృష్ణ, కిష్టయ్య, గట్టేశ్, ఫాజిల్, శ్రీనివాస్‌గౌడ్, సున్నం నరేశ్, రంజిత్, అరుణ్, కిరణ్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దారులన్నీ ఎల్కతుర్తికే..

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ వేడుకలకు గులాబీ దళం తరలివెళ్లింది. వరంగల్‌లోని ఎల్కతుర్తిలో జరిగే పార్టీ రజతోత్సవ సభ ఆదివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డితో పాటు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. అంత కుముందు సంగారెడ్డిలోని 30వ వార్డు బాలాజీనగర్‌లో ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్ ఆవిష్కరించారు. చలో వరంగల్ బస్సును ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బీరయ్య యాదవ్, వెంకటేశ్వర్లు, పెరుమాళ్ల నర్సింలు, అఖిల్, శేఖర్, అరుణ్, రాజు, కాశీ, ప్రసాద్‌రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు తరలివెళ్తున్న సంగారెడ్డి బీఆర్ఎస్ నాయకులు